మెడిసిన్ విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి

మెడిసిన్‌లో సీటు సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : జిల్లా కేంద్రానికి చెందిన పెండెం నాగన్నయాదవ్ (కౌన్సిలర్) కూతురు శ్రావణి ఈ ఏడాది నీట్‌లో ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శ్రావణిని వారి ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి అభినందించారు. ఉన్నతంగా చదివి మెడిసిన్ పూర్తి చేసి పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా చైర్మన్ కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, శ్రీనివాసులుయాదవ్, చిట్యాల రాము, వెంకటయ్య, శ్రీను, జోహెబ్, మోహన్, జమిల్ పాల్గొన్నారు.

సంత స్థలాన్ని ప్రభుత్వమే కాపాడాలి

- పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం డిమాండ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు

పెబ్బేరు, అక్టోబర్ 25 : పెబ్బేరు సంత స్థలాన్ని ప్రభుత్వమే కాపాడి ప్రజలకు చెందేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పాలకవర్గం డిమాండ్ చేసింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు మాట్లాడారు. సంత జరిగే మొత్తం 30.19ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని దుకాణాలు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, దీనిని పట్టణ ప్రజలు ప్రతిఘటించారన్నారు. వివాదస్పద మైన ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ చూపాలని, పెబ్బేరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. సంతను నిర్వహించే మొత్తం భూమి ఎట్టిపరిస్థితుల్లో పరులపాలు గాకుండా కాపలా ఉంటానని ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ భూమి ప్రమాదంలో పడిందని..అందుకే ఆయన సీఎం, మంత్రుల తోనైనా చర్చించి దానిని పరిరక్షించాలని కోరారు. ఆ భూమిపై హక్కులు తెచ్చుకున్న వ్యక్తులకు ప్రత్యామ్నాయం చూపించాలని, ఈసంత తెలంగాణలోనే పెద్ద వ్యాపార కేంద్రమని వారు గుర్తు చేశారు. లేకుంటే పెబ్బేరు సంత కనుమరుగైపో తుందని కరుణశ్రీ, కర్రెస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, ఎల్లస్వామి, గోపి బాబు, రామకృష్ణ, పార్వతి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

నీటి పాడుపులో భాగస్వాములు కావాలి

- జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూదన్

ఎల్లందొడ్డిలో మాట్లాడుతున్న కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూదన్

గట్టు, అక్టోబర్ 25 : భవిష్యత్తులో నీటి కొరత లేకుండా స్వచ్ఛమైన నీరు అందించే బాధ్యతను అందరూ తీసుకోవాలని కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూధ్ అన్నారు. జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూధ్ అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావుతో కలిసి మండలంలోని ఎల్లందొడ్డిని శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ నీటి సంరక్షణలో మహిళ భాగస్వామ్యం ముఖ్యమన్నారు. జలశక్తి అభియాన్ కింద గ్రామాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో రూఫ్ గార్డెన్ నీటిని నిల్వ చేసే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, శ్రీనివాస్, ఎంపీడీవో చెన్నయ్య, ఏపీఓ స్వామి, పాల్గొన్నారు

ప్రాణాలు పోతున్నా..పట్టింపులేదు!

- రాయాపురం శివారులో యథేచ్ఛగా బ్లాస్టింగ్‌లు

గట్టు, అక్టోబర్ 25 : జాతీయ రహదారి నిర్మాణం కోసం మెయిల్(ఎంఈఐఎల్) గద్వాల జులేకల్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ మండలంలోని రాయాపురం శివారు వద్ద 199 సర్వే నెంబర్‌లోని గుట్ట వద్ద ఏర్పాటుచేసిన క్వారీలో యథేచ్ఛగా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయి. ఈ క్వారీలో బ్లాస్టింగ్ జరిగి ఇటీవలనే ఓ కార్మికుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది జరిగినా క్వారీలో బ్లాస్టింగ్‌లు మాత్రం ఆగడంలేదు. తాజాగా గురువారం కూడా క్వారీలో బ్లాస్టింగ్ జరిగింది. బ్లాస్టింగ్ కారణంగా పొలాల్లో పనిచేసుకుంటున్న నవీన్‌కుమార్, పద్మమ్మలపై రాళ్లు పడగా వారికి గాయాలయ్యాయి. వీరితోపాటు పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. క్వారీలో యథేచ్ఛగా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపో తున్నా పట్టింపులేదా అని ప్రశ్నిస్తున్నారు. అయితే క్వారీలోని బ్లాస్టింగ్ ప్రాంతాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. బ్లాస్టింగ్‌పై సంబంధించి గాయపడిన నవీన్‌కుమార్ తండ్రి హరిజన తిమ్మప్ప ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లేశ్ తెలిపారు. సదరు సంస్థ ఎలాంటి సైరన్ సూచికలు, ఎర్రజెండాలను ఎక్స్ ప్లోజివ్ పరిధి వరకు పెట్టకుండా ఉండడం తోపాటు నిబంధనలు పాటించ కుండా బాధితుడు ఫిర్యాదులో తెలిపారన్నారు. బ్లాస్టింగ్ కారకులైన సూపర్‌వైజర్, మెకానిక్ ఇంజినీర్, కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్‌పైన చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, SYED KHAJA NASEERUDDIN S/o Mohammed Abdul Nayeem, R/o : 5-4-85/F/19, Mekala Banda, Tayyab Nagar, Mahabub Nagar - 509001, Changed My Name As MOHAMMED ABDUL HAKEEM
TT- MBNR

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.
MBNR-NT-98842

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రైతులకిచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

పెబ్బేరు, అక్టోబర్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీరంగాపురంలో వనపర్తి రైతుసదస్సు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండుగ అయితే రేవంత్‌రెడ్డి హయాంలో దండగ అయిందని ఆయన విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగే సదస్సుకు పెద్దఎత్తున రైతులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెండెం కురుమూర్తి, వెంకటస్వామి, గౌడానాయక్, సుదర్శన్‌రెడ్డి, రాధాకృష్ణ, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రైతాంగ ప్రజా నిరసన సదస్సును విజయవంతం చేయాలని శుక్రవారం జిల్లా కేంద్రంలోని 3, 4, 5 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు పర్యటించి కాలనీవాసుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గట్టుయాదవ్, లక్ష్మయ్య, రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న నడ్డి విరిచి వారిని హరి గోస పెడుతుందని, వారి బాధలు చూసి చలించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రైతాంగ ప్రజా నిరసన సదస్సును ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 29న చేపట్టే సదస్సును అన్ని వర్గాల ప్రజలు, రైతులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, నిరంజన్, బాలస్వామి, రాంచందర్, నందిమల్ల రవి, బండారు కృష్ణ, కంచె రవి, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, ఉంగ్లం తిరుమల్, నీలస్వామి, సూర్యవంశపు గిరి, స్టార్ రహీం, డాక్టర్ డ్యానియేలు, బాలరాజు, సిరిగిరి మన్నెం, గంధం విజయ్, హుస్సేన్, మునికుమార్, ఏకే పాషా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

జిల్లా కేంద్రంలోని వార్డుల్లో పర్యటించి మద్దతు కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రణాళికాబద్ధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వానకాలం ధాన్యం కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేర్వేరుగా పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఒకే కొనుగోలు కేంద్రంలో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని సేకరించడానికి వీలు లేదన్నారు. ఆయా గ్రామ పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, సన్న రకానికి ఎన్ని పెట్టాలి, దొడ్డు రకానికి ఎన్ని పెట్టాలి అనేది పకడ్బందీగా ప్రణాళికాబద్ధం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఏ రైతు తన ధాన్యాన్ని ఎక్కడ ఏ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలనేది ఏఈవోల ద్వారా రైతులకు సమాచారం వెళ్లాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, డీఏవో గోవింద్‌నాయక్, డీఆర్డీవో ఉమాదేవి, పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డీఎం సివిల్ సప్లై ఇర్ఫాన్, డీపీఎం అరుణ పాల్గొన్నారు.

పశుగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో పశుగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ పశుగణన సర్వేకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వరకు అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను మొబైల్ యాప్ ద్వారా గణించాల్సి ఉంటుందన్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు మొదలైన పశువులను లెక్కించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, డీఆర్డీవో ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంక ట్యేర్లు, డీపీఆర్‌వో సీతారాం తదితరులు ఉన్నారు.

కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : జిల్లాలోని ఐటీఐలో అందుబాటులో ఉన్న అత్యాధునిక కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. టాటా కంపెనీ సహకారంతో ప్రభుత్వం నూతనంగా కోర్సులను ప్రవేశపెట్టిందని, కోర్సు పూర్తికాగానే టాటా కంపెనీల ద్వారా ఉద్యోగాల నియామకాలు ఉంటాయని, ఇంకా 61సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 30లోపు చేరాలని సూచించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ప్రవేశాలు పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు 9490202037 నెంబర్‌ను సంప్రదించి అడ్మిషన్ పొందాలని చెప్పారు.

వనపర్తి కలెక్టరేట్‌లో పశుగణన సర్వే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమన్వయంతో పనిచేసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 25 : గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్‌శాఖ ఏఈలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రామ స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని మండలాల ఆర్ఐలు, ఎంపీవోలు, ఇరిగేషన్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారంలో ఒకసారి మూడు విభాగాల అధికారులు సమావేశమై పెండింగ్ దరఖాస్తులు క్లీయర్ చేయాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి వారి దరఖాస్తులపై అవసరమైన సమాచారం సేకరించుకొని పరిష్కరించాలని ఆదేశించారు. సకాలంలో స్పందించని వారిని గుర్తించి ప్రత్యేక జాబితా తయారు చేసి ఎంపీవోలు ప్రతి రోజూ కనీసం 100 ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేయాలన్నారు. ఆర్ఐ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున వాటిని వేగంగా పూర్తి చేయాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్‌డీసీ శ్రీనివాస్‌రావు, డీపీవో శ్యాంసుందర్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, టీపీవో కుర్మన్న పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కమిటీ సభ్యులు కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్‌ను కలిసి సన్మానించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అధికారులు రహిమొద్దీన్, వెంకటరాజారెడ్డి, శశిధర్‌రెడ్డి, రామచంద్రప్ప సతీశ్‌కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

గద్వాల పట్టణంలో శుక్రవారం ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించింది. ముందుగా మున్సిపల్ కార్యాలయాన్ని చేరుకొని అక్కడ కార్యకలాపాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థానా ధీశుల కాలంలో నిర్మించిన లింగం, చొక్కం బావి వంటి పురాతన నీటి మార్గాలను పరిశీలించి వాటి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. వీధివ్యాపారుల దుకాణాలను పరిశీలించి బ్యాంకుల ద్వారా అందిన రుణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన కర్రీ పాయింట్, రాఘవేంద్ర కాలనీలో చేనేత కార్మికుల ఇండ్లకు వెళ్లి చీరలు తయారు చేసే విధానాన్ని పరిశీలించి సంగాల సమీపంలో ఉన్న చెన్న కేశవపార్కును సందర్శించారు. పర్యటించిన వారిలో ట్రైనీ అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, అదమ్మో హిక్రుద్దీన్, హర్షిత్‌కుమార్, పృమల దివ్య, రిషబ్‌జైన్, డింపల్ యాదవ్, నికి తాయాదవ్, బసవరాజ్, సిమ్రాన్ భరద్వాజ్, పుష్కర్ వర్మ, ఆదర్శ్, మనోజ్‌కుమార్, లోకేష్‌యాదవ్, ఇంద్రజిత్, వాలికర్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలో ట్రైనీ అధికారులు

ట్రాన్స్‌ఫార్మర్ రాగి ప్లేట్ల చోరీ

ఆత్మకూరు, అక్టోబర్ 25 : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి ప్లేట్లు, ఆయిల్‌ను దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని గుంటిపల్లి గ్రామ శివార్లలో చోటుచేసుకున్నది. జూరాల ఎడమ కాల్వకు అనుసంధానంగా ఉన్నటువంటి గుంటిపల్లి ఎత్తి పోతల పథకం వద్ద 100కేవీ ట్రాన్స్ ఫార్మర్‌లోని రాగి ప్లేట్లు, ఆయిల్, ఇనుప గేటును దుండగులు ఎత్తుకెళ్లారు. గురువారం ఆర్ధరాత్రి ఘటన జరిగిఉట్లు భావిస్తుండగా గ్రామస్తులు శుక్రవారం ఉదయం గుర్తించారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, మాసన్న, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాములు, షేక్ మహ్మద్, శ్రీను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గోపాల్‌పేట, అక్టోబర్ 25 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు..కోడేరు మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన మనోజ్ శుక్రవారం ఏదుల వాగు నుంచి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 25 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కమాండెంట్ సాంబయ్య బెటాలియన్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఎర్రవల్లి మండలంలోని పడోపటాలంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ చౌహన్, ఆర్ఐలు రాజారావు, వెంక టేశ్వర్లు, రాజు, గోపాల్, సుధీర్, సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనేక సమస్యలు

అమరచింత, అక్టోబర్ 25: ఆడపిల్లలకు చిన్న వయస్సులో పెండ్లిళ్లు చేస్తే వారికి అనేక అనారోగ్య సమస్యలు వస్తాయిని, ఆడపిల్లల తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై ఐసీడీఎస్ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్ సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి బాల్య వివాహాల నివారణ కార్యక్రమంపై వివిధ శాఖ అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో నర్సింహ్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నర్మద, ఏపీఎం శ్రీనివాసులు, ప్రభుత్వ వైద్యులు రూపశ్రీ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

కార్యకర్తల కుటుంబాలకు ఇన్సురెన్స్ ఉత్తర్వులను అందజేస్తున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25: కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దురదృష్టవశాత్తు మృతి చెందిన 44మంది బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2లక్షల చొప్పున ఉత్తర్వులను అందజేశారు. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టు గొమ్మలని వారికి కాపాడుకుం టుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీమా ఇన్సురెన్స్ ఇన్‌చార్జి భరత్‌కుమార్ , బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సత్ప్రవర్తన..మంచి స్నేహితులతోనే ప్రశాంతత

- సైకాలజిస్ట్ ప్రదీప్‌కుమార్

గట్టు, అక్టోబర్ 25 : సత్ప్రవర్తన, మంచి స్నేహితులతో సహవాసం మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని సైకాలజిస్ట్ ప్రదీప్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడిని అధిగమించడం ఎలా? అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న మానవుని జీవన విధానం మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందన్నారు. పట్టణీకరణ, వలసలు, నిరుద్యోగం, నేరాలు, హింస, ఒత్తిడి, ఆందోళన, భయం మొదలగునవి వ్యక్తి మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయన్నారు. వీటిని అధిగమించడానికి ధాన్యం, యోగా వంటి దోహదపడుతాయని సైకాలజిస్ట్ ప్రదీప్‌కుమార్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి కేఎస్‌డీ రాజు, అధ్యాపకులు రాజగోపాల్, రాఘవేంద్ర, మహేశ్, భరత్, రంగస్వామి, దిలీప్‌కుమార్, విష్ణు, అంజి, శ్రీజ, సుప్రజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సైకాలజిస్ట్ ప్రదీప్‌కుమార్

కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దాశరథి

విద్యార్థినికి ప్రసాంశ ప్రతం అందజేస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కవి దాశరథి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాష చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ప్రభుత్వ సాహిత్య త్రైమాసిక పత్రిక 'పునాస' సంచికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమాతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడే సాబ్, సాహి తీమిత్రులు డాక్టర్ నాలేశ్వరంశంకరం, మల్లికార్జున్, మనో హల్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌రెడ్డి, సరోజిని దేవి, రాధ, ఎల్లయ్య, రంజిత్‌కుమార్ ఉన్నారు.

ఖిల్లాలో రెండు పంచాయతీలు ఏర్పాటు

- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 25 : ఖిల్లాఘణపురంలో కొత్తగా రెండు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మల్కిమియాన్‌పల్లి పరిధిలోని సూర్య తండా, దేవబండతండా, వసరాంతండాలను రెండు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. ఆయా కొత్త గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను కూడా పంచాయతీ కార్యదర్శులు నోటీసు బోర్డులపై ఏర్పాటు చేసినట్లు జిల్లా, మండల స్థాయి అధికారులు తెలిపారు.

పంటలను కాపాడాలి

గోపాల్‌పేట, అక్టోబర్ 25 : శ్రీశైలం ప్రాజెక్టు నీటితో నిండుకుండలా ఉన్నా ప్రభుత్వం 29 ప్యాకేజీ ప్రధాన కాల్వ ద్వారా కేఎల్ఐ డీ-8 కాల్వకు నీరు వదలడం లేదని మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత 3, 4 రోజులుగా కాల్వల్లో నీళ్లు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, కేఎల్ఐ. డీ-8 కాల్వ నీటిపై ఆధారపడి కాల్వ వెంట వానకాలం 5 మండలాల్లో వేల ఎకరాల్లో ఆరు తడి, వరి పంటలు సాగు చేశారని, పంటలు మధ్యస్థ, చివరి దశలో ఉన్నాయని, అసమర్థ కాంగ్రెస్ పాలనలో పంటలకు పూర్తి స్థాయిలో నీరందించ పోవడంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే 29 ప్యాకేజీ ద్వారా కేఎల్ఐ, డీ-8 కాల్వకు నీళ్లు వదలి పంటలను కాపాడాలని కోరారు.

పశువులను కాపాడుకోవాలి

గద్వాల(అలంపూర్), అక్టోబర్ 25 : పశువైద్యుల సలహాల మేరకు సరైన సమయంలో మందులు వాడి అంటువ్యాధుల నుంచి పశువులను కాపాడుకోవాలని జిల్లా పశు